ADROIT PUBLIC RELATIONS PVT. LTD.
No. 5, Damodara Mudali Street,
Chetput, Chennai - 600 031, India
Phone : 044-28362166, 28362343

| Publication | Vaartha |
|---|---|
| Date | 07.03.2019 |
| Edition | Tamil Nadu |
| Page No | 15 |




సమావేశంలో మాట్లాడుతున్న సీహెచ్ నాడిగర్, తదితరులు

# 14 నుంచి చెన్నై ట్రేడ్ సెంటర్‌లో ఐఈఎస్ఎస్ ప్రదర్శన

**చెన్నై, మార్చి 6, ప్రభాతవార్త :** ఈ నెల 14, 15, 16 తేదీల్లో చెన్నైలో ఇంజినీరింగ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్ (ఈఈపీసీ) ఇండియా ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఇంజినీరింగ్ సోర్సింగ్ షో (ఐఈఎస్ఎస్) ఎనిమిదో ఎడిషన్ జరుగనున్నట్లు ఈఈపీసీ ఇండియా రీజనల్ డైరెక్టర్ సీహెచ్ నాడిగర్ తెలిపారు. ఈ సందర్భంగా చెన్నైలో జరిగిన సమావేశంలో సీహెచ్ నాడిగర్, ఈఈపీసీ ఇండియా సీనియర్ వైస్ చైర్మర్ మహేష్ దేశాయ్, బెంగళూరు బెల్జియం ట్రేడ్ అండ్ ఇన్‌వెస్ట్‌మెంట్ కమిషన్ ఆఫ్ ఫ్లాండర్స్ జయంత్ నాడియా, తమిళనాడు ప్రభుత్వ ఎంఎస్ఎంఈ సెక్రటరీ ధర్మేంద్ర ప్రతాప్ యాద్ పాల్గొని వివరాలను వెల్లడించారు. సీహెచ్ నాడిగర్ మాట్లాడుతూ చెన్నైలోని ట్రేడ్ సెంటర్‌లో ఈ నెల 14, 15, 16 తేదీల్లో ఏర్పాటు కానున్న ఇంటర్నేషనల్ ఇంజినీరింగ్ సోర్సింగ్ షోలో దేశంలోని 40 ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. అంతే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో దేశాలు ఈ ప్రదర్శనలో పాల్గొననన్నుట్లు తెలిపారు. ఈఈపీసీ ఇండియా సీనియర్ వైస్ చైర్మన్ మహేష్ దేశాయ్ మాట్లాడుతూ ఇంజినీరింగ్‌లో నూతన ఆవిష్కరణలు, సాంకేతికతను తమిళనాడు ఇంజినీరింగ్ పరిశ్రమలకు పరిచయం చేసేందుకు ఈ ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న తమిళనాడు రాష్ట్ర ఎంఎస్ఎం విభాగం కార్యదర్శి ధర్మేంద్ర ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ చెన్నైలో ఈ ప్రదర్శన ఏర్పాటుకు ఎంఎస్ఎంఈ ప్రత్యేక సహకారాన్ని అందించనున్నట్లు తెలియజేశారు. భారత్‌లో ఎంఎస్ఎంఈ రంగంలో ఎగుమతులకు చక్కని ప్రోత్సాహం లభిస్తోందని, ఇటువంటి ప్రదర్శనలు కొత్త సాంకేతికత గురించి అవగాహన పొందేందుకు ఎంఎస్ఎంఈలకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తూత్తుకుడి ప్లాంట్ గురించి ఆయన మాట్లాడుతూ స్టెరిలైట్ మూతపడటం వల్ల రాగి ఉత్పత్తుల తయారీ, ఎగుమతులు తగ్గిన మాట నిజమేనని, పర్యావరణం, స్థానిక పరిస్థితులను కూడా పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుందని ధర్మేంద్ర ప్రతాప్ యాదవ్ పేర్కొన్నారు.